ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
శనివారం | 18 ఏప్రిల్ 2026 | 10 పేజీలు

## సల్లగుండు సారూ..!

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు మొర్రి పండ్లు అమ్ముకొనే మహిళల దీవెనలు
- రోడ్డు పక్కన పండ్లు అమ్ముకునే మహిళలతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాటా-ముచ్చట


2



# భానుడి భగ భగ

- ముదురుతున్న ఎండలు
- బయటకెళ్లేందుకు జంకుతున్న జనం
- 44.3 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- పగలు భగభగ రాత్రి ఉక్కపోత
- నిర్మానుష్యంగా రహదారులు
- వ్యాధుల బారిన చిన్నారులు, వృద్ధులు

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు విపరీతంగా మండిపోతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం నుంచే భానుడి భగభగలకు పగటి ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. ఎండలు దంచికొట్టడంతో భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయి. దీంతో నోరులేని మూగజీవాలు తాగునీటి కోసం అల్లాడుతున్నాయి. శుక్రవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు 44.3 డిగ్రీలు కాగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 26 డిగ్రీలుగా నమోదయ్యాయి. జిల్లాపై మరో 48 గంటల పాటు వడగాలుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఆసుపత్రుల్లో చిన్న పిల్లలు, బాలింతలు, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా ఉపాధి కూలీలు తీవ్ర ఎండతో అస్వస్థతకు గురవుతున్నారు. మధ్యాహ్నం సమయంలో కొందరు మహిళలు, వృద్ధులు, పిల్లలు గొడుగు సహాయంతో బయటకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

వివరాలు 9లో


9

## ఎయిర్‌పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్

- ఫీల్డ్ సర్వే పూర్తి చేసినఅధికారులు
- ఎయిర్ పోర్టుతో పాటు ఎయిర్ ఫోర్స్ స్టేషన్
- ఆదిలాబాద్‌లో స్థల పరిశీలనకు జిల్లాలో పర్యటించిన కేంద్ర రక్షణ శాఖ బృందం
- ప్రస్తుత స్థలంతో పాటు మరో 12 వందల ఎకరాలు అవసరమని అంచనా

ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు అంశం కీలక దశకు చేరుకుంది. ఇటీవల కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి ఢిల్లీలో స్పష్టత ఇవ్వడంతో ఈ ప్రక్రియ వేగం అందుకుంది. ఇందులో భాగంగానే శుక్రవారం కేంద్ర రక్షణ శాఖ, ఎయిర్ ఫోర్స్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసిఫీల్డ్ సర్వే నిర్వహించారు. ఎరోడ్రం మైదానం, పరిసర ప్రాంతాలను పరిశీలించి పలు సాంకేతిక అంశాలపై చర్చించారు. సర్వేలో సబర్వాల్, ఎస్.జీ ఇగ్డా, రాజీవ్ శాకుల్, కాత్యాయని, కల్నల్ నటరాజ్, ఎస్.కే రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ వారికి స్థానిక పరిస్థితుల పై వివరాలు అందించారు.

## 'రిజిస్ట్రేషన్'లో కలకలం

- మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ మెరుపు దాడులు
- రికార్డులను జల్లెడ పట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు
- విజిలెన్స్ సోదాలతో డాక్యుమెంట్ రైటర్ల పరార్
- కార్యాలయాలకు తాళాలు




4

## పీఆర్‌సీ కోసం ఉద్యోగ సంఘాల పోరుబాట

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఉద్యోగుల ఆందోళన..
- జేఏసీ ఆధ్వర్యంలో సర్కారు వైఖరిపై నిరసన
- డిమాండ్‌ల సాధనకు ఉద్యమిస్తామని ప్రకటన

ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యోగ సంఘాల జేఏసీ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ కార్యాల యాల వద్ద ఉద్యోగ సంఘాలు ధర్నాకు దిగాయి. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జేఏసీగా ఏర్పడి సర్కారుపై పోరును ప్రకటించాయి. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, సెక్రటరీ జనరల్ డాక్టర్ పిజి రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పిఆర్సి, ఈహెచ్ఎస్ తదితర ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేశారు.







# సల్లగుండు సారూ..!!

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు మొర్రి పండ్లు అమ్ముకొనే మహిళల దీవెనలు
- రోడ్డు పక్కన పండ్లు అమ్ముకునే మహిళలతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాటా-ముచ్చట
- పండ్లన్నీ కొని డబ్బులు ఇచ్చిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

పేద ప్రజలతో మమేకమయ్యే తత్వం ఆయనది..పేదల కష్టాలు విని ఆదుకోవడం ఆయన నైజం..పేదల మనస్సును గెలిచిన ప్రజా నాయకుడు అయన.ఆయన ఎవరో కాదు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఆయన పొట్టకూటికోసం రోడ్డు పక్కన చిరు వ్యాపారం చేసుకొనే పేదలను చూడగానే తన అధికార దర్పం పక్కన పెట్టి వారి వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసు కోవడం ఆయనలో ఉన్న మానవత్వం గ్రామీణ పేదలను హృదయాలను రంజింప జేస్తుంది.అటవీ ప్రా తం కావడంతో ఇక్కడి పేదలు అడవిలో దొరికే పండ్లు తీసు కొచ్చి రోడ్డు పక్కన కూర్చొని అమ్ముకోవడం పరిపాటి.. మొక్క జొన్న కంకులు ఏడాది పొడవున అమ్ముకొంటుంటారు.. వేసవిలో అడవిలో దొరికే మొర్రి పండ్లు, తునికి పండ్లు అమ్ముకోని ఆదాయం పొందుతారు. ఉట్నూర్ నుంచి ఇందనపల్లి రోడ్డుపై వచ్చి పోయే ప్రయాణికులు వాటిని కొనుక్కొని ప్రయాణంలో వాటి రుచిని ఆస్వాదిస్తారు. ఇదే రోడ్డుపై ప్రయాణం సాగించే ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రోడ్డుపై తనకు కనబడప్పుడల్లా చిరు వ్యాపారుల దగ్గరకు వెళ్లి పలకరించి వారి సమస్యలను తెలుసుకొని గ్రామీణ ప్రజల కష్టాలపై దృష్టి సారిస్తారు.. ఆయన ఖానాపూర్ నుంచి ఉట్నూర్ వస్తుండగా బిర్సాపేట్ సమీపంలో రోడ్డు పక్కన కూర్చొని మొర్రి పండ్లు అమ్ముతున్న వారిని చూసి తన వాహనాన్ని ఆపివారితో ముచ్చటించారు. వారి బాగోగులు తెలుసుకొన్నారు. ఎండ తీవ్రంగా ఉందని ఇంటికి వెళ్లాలని సూచించి వారి వద్ద ఉన్న పండ్లు అన్ని కొనుగోలు చేసారు. వారికి వెయ్యి రూపాయలు చెల్లించారు.ఎమ్మెల్యే తమ వద్ద ఆగి మొర్రి పండ్లు కొనుగోలు చేసి తాము అమ్ము కునే ధర కంటే ఎక్కువ డబ్బులు చెల్లించిన ఎమ్మెల్యేకు కృత జ్ఞతలు తెలిపారు.. నువ్వు సల్లగుండాలి సారూ.. అని ఆశీర్వదించారు.







## పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల నిరసన

**బెజ్జూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో డి.టి. భీమ్లా నాయక్‌కు మెమోరాండం సమర్పించారు. పిఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ, 2004కు ముందు నియామకమైన వారికి ఓపీఎస్ అమలు వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జిల్లా కో-చైర్మన్ అబ్దుల్ ఖమర్ కోరారు. 64 పెండింగ్ అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో మినహాజ్ అలీ, పునేష్, డోంగ్రే సంతోష్, శ్యాం, కవిత, జ్యోతి, రమేష్ బాబు పాల్గొన్నారు.

## కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తుల స్వీకరణ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నలుగురు సభ్యులను ఎన్నుకుంటారు. వీరిలో ఇద్దరు మైనారిటీలు, ఇద్దరు ఇప్పటికే కౌన్సిలర్లుగా పనిచేసిన వారు ఉంటారు. రెండు విభాగాల్లోనూ ఒక మహిళ సభ్యురాలు ఉంటా రు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 25లోపు పూర్తి వివరాలను సమర్పించాలని కమిషనర్ రాజు తెలిపారు.

## రెబ్బెనలో సీపీఆర్‌పై అవగాహన

**రెబ్బెన, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా సీపీఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బందితో కలిసి సీపీఆర్ విధానాన్ని ప్రదర్శించి, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడంలో దాని ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' ప్రాముఖ్యతను, బాధితులకు సహాయం చేసేవారికి ప్రభుత్వం అమలు చేస్తున్న 'రాహ్-వీర్' పథకంగురించి ఏఎస్పీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో



ఎస్సై వెంకట కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువుల్లోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతు లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేప ట్టాలని సూచించారు. ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అలాగే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగినన్ని గన్నీ సంచులు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సామాగ్రి సమగ్రంగా ఉందో లేదో పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు తనిఖీలు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బం దీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శ కత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిలర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం చేపట్టిన సర్వేలో బీసీలను తక్కువగా చూపెట్టారు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మాజీ మంత్రి జోగురామన్న ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే కాదని, అది అసమగ్ర సర్వే అని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ వ్యతిరేకి అని, సర్వేలో బీసీలను తక్కువగా చూపారని ఆయన అన్నారు. సర్వేలో నిజానిజాలు తేలాలంటే రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 33 మండలాల్లో పైలెట్ ప్రోగ్రాం పెట్టాలని ఆయన సూచించారు.

## ఎస్పీని సన్మానించిన ట్రస్మా సభ్యులు

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మహిళల భద్రత కోసం నిర్మల్ జిల్లాలో ప్రవేశపెట్టిన 'పోలీస్ అక్క' కార్యక్రమం ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు గెలుచుకుంది. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ జానకి షర్మిలను ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పోలీస్ అక్క కార్యక్రమానికి జాతీయస్థాయిలో గుర్తింపు రావడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు శ్రీధర్ పాల్గొన్నారు.



# పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## టీజీఈ జేఏసీ డిమాండ్

**సిర్పూర్ (టి), ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ టీజీఈ జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ రహీముద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ నాయకులు మాట్లాడుతూ పీఆర్‌సీ కమిషన్ రిపోర్ట్‌ను తెప్పించి జూన్ 2లోపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే 2004 సంవత్సరం కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న 64 అంశాలలో పెండింగ్‌లో ఉన్న వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈ జేఏసీ నాయకులు జాదవ్ సుభాష్, మేడి లక్ష్మీనారాయణ, వెంకటరమణ, చిన్న అంకు, సబీనా, పురుషోత్తం, రవికుమార్, రమణ, డి.హరీష్, కె.హరీష్ కుమార్, విద్యాచరణ్, ఉపేందర్, కర్ణాకర్, సాయి, తరుణ్, వంశీ, కార్తీక్, యుగంధర్ మరియు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.





## తెలంగాణపై తేజస్వి సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం

**బోథ్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

పార్లమెంట్ వేదికగా బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడం సరైనది కాదని సోనాల మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు చౌహాన్ వినోద్ డిసిసి కార్యదర్శి దూలకు పోశెట్టిలు విమర్శించారు. ఆయన మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ అనేది గుర్తుంచుకోవాలన్నారు. ఆయన తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోత్ నియోజకవర్గ అధ్యక్షులు జింగాల భోజన్న మాజీ సర్పంచ్ సోయం బాపూరావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్, రామ్మాయి రాము మునేశ్వర్ సోమన్న భీమ్రావు పాటిల్, సుధీర్ కుమార్, జి బోజరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలు నిలిపివేయాలని వినతి

**మామడ, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మామడ మండలం ఆదర్శనగర్ గ్రామ శివారులోని గుట్ట నుంచి అక్రమంగా తరలిస్తున్న మొరం తవ్వకాలను నిలిపివేయాలని శుక్రవారం కమల్ కోట్ గ్రామ సర్పంచ్ ముత్యం రెడ్డి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఆదర్శనగర్ గ్రామ శివారులోని 131 సర్వే నంబర్ ప్రభుత్వ భూమి నుండి కొద్ది రోజులుగా అక్రమంగా మొరం తరలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి మొరం తవ్వకాలను నిలిపివేయాలని కోరారు.

# పసికందుతో ప్రియుడి ఇంటి ఎదుట యువతి ఆందోళన

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని గర్భవతిని చేశాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో ఆ వ్యక్తి ముఖం చాటేశాడు. దీంతో యువతి పసికందుతో ప్రియుడి ఇంటి ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టింది. ఈ ఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంటలో చోటుచేసుకుంది. బాధిత యువతి కంటతడి పెట్టుకుంటూ తన గోడును చెప్పుకుంది. వివరాల్లోకి వెళితే.. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన సోతుకు సాయిరాజ్ గుడిపేట బెటాలియన్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా లొంగదీసుకున్నాడని బాధిత యువతి తెలిపింది. యువతి గర్భం దాల్చిన విషయం అతనికి చెప్పడంతో ముఖం చాటేసాడని కంటతడి పెట్టుకుంది. యువతికి నెలలు నిండడంతో 3 రోజుల క్రితం



యువతి ప్రసవించింది. ఈ విషయం తెలియగానే యువకుడు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులతో కలిసి ఏఆర్ కానిస్టేబుల్ ఇంటి వద్ద ఆందోళనకు దిగినట్లు యువతి తెలిపింది. తనకు న్యాయం చేసేదాకా కదిలేది లేదని కానిస్టేబుల్ ఇంటి ఎదుట బైఠాయించింది. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## సమక్క గ్రామంలో విషాదం

# మూడు రోజుల్లో దంపతులు మృతి



**ఇంద్రవెల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలం సమక్క గ్రామానికి చెందిన కోరెంగ మాన్కుబాయి, దేవరావు దంపతులు అనారోగ్యంతో మూడు రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత ఒకరు మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మూడు రోజుల వ్యవధిలో భార్యాభర్తలు అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క- భుజంగరావు దంపతులు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతులు సుగుణక్కకు బంధువులు కావడంతో ఆమె తీవ్ర విచారం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుగుణక్క వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## తెల్లజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి

**బోథ్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గంలో మొక్కజొన్న తెల్లజున్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం మార్క్ఫెడ్ ఎండి శ్రీనివాసరెడ్డిని బోథ్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి చొరవతో ఆడే గజేందర్ సహకారంతో జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే పంట కొనుగోలు పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని వారి వివరించాంన్నారు. మార్క్ఫెడ్ ఎండి కలిసిన వారిలో బోత్ బ్లాక్ ఆత్మ చైర్మన్ జి రాజు యాదవ్ మాజీ ఎంపీటీసీ సహకార సంఘం డైరెక్టర్ సట్ల ఉమేష్ కాంగ్రెస్ పార్టీ మాజీ బ్లాక్ అద్యక్షులు మెరుగు నరసింహ దాస్ యువ నాయకులు ఆలపాటి అచ్యుతానంద రెడ్డిలో ఉన్నారు ప్రభుత్వం కొనుగోలు ప్రారంభిస్తే రైతులకు న్యాయం చేసి ఉన్నట్లు అవుతుందని వారు పేర్కొన్నారు.

## అగ్నిప్రమాదల్లో నష్టపోతున్న రైతులు

**ముథోల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలో గత పది రోజుల నుంచి మాలేగాం, సిరిపెల్లి, కుభీర్ హంపొలి గ్రామాల్లో మొక్క జొన్న పంటలు రైతు ఎంతో కష్టపడి ఎండనక వాననక రవి సీజన్లో సాగు చేయడం జరిగింది. సాగుచేసిన రైతులు మొక్కుతున్న చేతికి వచ్చే సమయంలో కోత కోసి కుప్పలు వివిధ కారణాల వల్ల కారణాల వల్ల అగ్ని ప్రమాణాలు విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల ప్రమాదాలు సంభవించి చేతికి వచ్చిన పంటలు కాళ్ళ ముందే కాడి బూడిద కావడం చూసి రైతులు అన్నిటిపర్వం అవుతున్నారు. దింతో జరిగిన సంఘటనలు 10రోజుల వ్యవది లోనే మండలంలో ఆరు గ్రామంలో మొక్క జొన్న పంటలు కాలిపోవడం జరిగింది శుక్రవారం మండలంలోని చాత గ్రామానికి చెందిన తోట గంగారం అనే రైతుకు సంబంధించిన మొక్క జొన్న పంట ఉదయం సమయంలో అగ్ని ప్రమాదం వల్ల 20గుంటల్లో మొక్క జొన్న కాలిపోవడం చుసిన రైతు కంటి తడి పెట్టుకొని రెవెన్యూ అధికారులకు ఆర్ఐ శ్రీనివాస్ సమాచారం అందించగా అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలించి రైతు కు 50వేల వరకు నష్టం వాటిలినట్లు అంచనాలు వేసి ప్రభుత్వనికి, ఉన్నత స్థాయి అధికారులకు నివేదికలు పంపిస్తామని తెలిపారు.



# పీఆర్సీ వెంటనే అమలు చేయాలి



**కాగజ్‌నగర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

పీఆర్సీ వెంటనే అమలు చేయాలని టీజీఈ జేఏసీ నాయకుడు ఏటుకూరి శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయుల రిటైర్డ్, కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో టీజీఈ జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం కాగజ్‌నగర్ తహసీల్దార్ మధూకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు ఏటుకూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జూన్ 2 వరకు పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను రెండు దశల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. మే 1 నుంచి హెల్త్ కార్డులు, సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ వి?ధానాన్ని అమలు చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు గిరిజన సంక్షేమ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయాలని చెప్పారు. సీపీఎస్ ఉద్యోగుల కరువు భత్యం డీఏ రూపంలో విడుదల చేయాలన్నారు. వీటితో పాటు పెండింగ్‌లో ఉన్న 64 సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

# ప్రాణదాతగా 'సిపిఆర్'.. పోలీసులకు ప్రత్యేక శిక్షణ



**■ ఆదిలాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో 'అరైవ్ అలైవ్' వారోత్సవాలు.. పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
"అరైవ్ అలైవ్" వారోత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఈరోజు స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన రిమ్స్ ఆసుపత్రి నిష్ణాతులైన అనస్తేషియా వైద్యులచే డయల్ 100, బ్లూ కోర్ట్, స్పెషల్ పార్టీ, ఏ ఆర్ సిబ్బందికి సిపిఆర్ (జూ=) మరియు ఫస్ట్ ఎయిడ్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాద సందర్భంలో ప్రాణాలు కాపాడడంలో సిపిఆర్ కీలక భూమిక పోషిస్తుందని, గోల్డెన్ అవర్‌లోపు బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందిస్తే ప్రాణాలను రక్షించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. సిపిఆర్ చేయడానికి ముందు బాధితుడు స్పృహలో ఉన్నాడో లేదో నిర్ధారించుకోవాలని, గుండె స్పందన ఆగిపోయిన సందర్భంలో మాత్రమే సిపిఆర్ నిర్వహించాలని సూచించారు. రోడ్డుపై జరిగిన ప్రమాదాలను గమనించిన వెంటనే స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చిన వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రహ-వీర్" పథకం ద్వారా నగదు బహుమతి లభిస్తుందని, అలాగే ప్రమాద బాధితులకు సమీప ఆసుపత్రిలో ?1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో పాల్గొనడం జరిగింది. అధికారులు, సిబ్బందికి ప్రతి ఒక్కరికి శిక్షణను అందించి ప్రాణాపాయ సమయంలో రక్షించేలా సంసిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు, ఆర్ఐలు, రిజర్వ్ సిబ్బంది రిమ్స్ వైద్యులు అనస్థీషియా డా శ్యామ్ సుందర్, డా గంగాధర్, డా వివేక్, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సప్లయి చైన్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై వర్క్ షాప్




**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
అగ్రికల్చర్ సెక్టార్ సప్లయి చైన్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై శుక్రవారం కలెక్టరేట్లో వర్క్ షాప్ నిర్వహించారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, లేబర్ డిపార్ట్మెంట్ తెలంగాణ సంయుక్తంగా ఎలిమినేషన్ ఆఫ్ చైల్డ్ లేబర్ ఇన్ అగ్రికల్చర్ సప్లయి చైన్, చైల్డ్ లేబర్ ప్లాట్ఫారం (సిఎల్ పి) కింద రాష్ట్రంలో ఎంపికైన నాలుగు జిల్లాలలో ఒకటైన నిర్మల్ జిలాలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మూలనకు చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చైల్డ్ లేబర్ ప్లాట్ఫామ్ రంజిత్ ప్రకాష్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రాజేశ్వరమ్మ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ముత్యంరెడ్డి, కార్మిక శాఖ అధికారి రాజలింగు, ఇతర అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీఓ

**జైనూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండలం జంగం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జంగం రహదారి పక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సుధాకర్ రెడ్డి జంగం సర్పంచ్ పెందూర్ అనుసయా అర్జున్ ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ ప్రారంభించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ అనుసయా అర్జున్ తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎండాకాలంలో తాగునీటి కోసం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని, అలాంటి సమయంలో చలివేంద్రాల ఏర్పాటు చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనుసయ అర్జున్ ఉప సర్పంచ్ సజ్జద్ అలీ కార్యదర్శి మనోజ్ కుమార్ వార్డు సభ్యులు, నాసోరోదిన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు

**సోనాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
సోనాల మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం గ్రామపంచాయతీ వారు శుక్రవారం బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేశారు. తీవ్రమైన ఎండల దృశ్య ప్రయాణికుల అవసరాలను గుర్తించి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ యాల బిందుజ పాలకవర్గం సభ్యులు తెలిపారు. సమీప భవిష్యత్తులో బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రయాణికుల అవసరాలను తీరుస్తామని పాలకవర్గం వారు పేర్కొన్నారు.



# పీఆర్‌సీ కోసం ఉద్యోగ సంఘాల పోరుబాట



**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యోగ సంఘాల జేఏసీ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఉద్యోగ సంఘాలు ధర్నాకు దిగాయి నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల ఆసిఫాబాద్ జిల్లాల్లో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జేఏసీగా ఏర్పడి సర్కారుపై పోరును ప్రకటించాయి.

**కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగ జేఏసీ ధర్నా...**
రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, సెక్రటరీ జనరల్ డాక్టర్ పిజి రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పిఆర్సి, ఈహెచ్ఎస్ తదితర ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా పరిశీలకులుగా విచ్చేసిన రాష్ట్ర పెన్షనర్ల ప్రధాన కార్యదర్శి ఎం సి లింగన్న మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఇవ్వవలసిన రెండో పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ ను ప్రభుత్వం త్వరగా మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగుల హెల్త్ కార్డులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మరో పరిశీలకుడు జుట్టు గజేందర్ మాట్లాడుతూ.. సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంలో ఈ విషయాన్ని మేనిఫెస్టోలో పొందుపరిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా కార్యదర్శి ధాత్రిక రమేష్ జిల్లా టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి కూడాల రవి కుమార్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లక్ష్మణ్ , పీఆర్‌టియు అధ్యక్షుడు నరేంద్ర బాబు, జిల్లా ఏఈఓల అధ్యక్షుడు అశోక్, డిటిఎఫ్ అధ్యక్షుడు విజయ్ కుమార్, యుటిఎఫ్ అధ్యక్షుడు దాసరి శంకర్ అన్ని సంఘాల యూనియన్ బాధ్యులు, పెద్ద సంఖ్యలో గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు పెన్షనర్లు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.



## ఉపాధి పనుల పరిశీలన

**వాంకిడి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.దత్తారం శుక్రవారం వాంకిడి మండలంలోని సారండి గ్రామ పంచాయతీలో జరుగుతున్న సీసీటీ ఉపాధి హామీ పనుల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 6 గంటలకే పనికి హాజరై, కొలతల ప్రకారం రోజుకు రూ.307 వేతనం పొందేలా పనులు చేయాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీరు, నీడ వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సర్పంచ్ బాపూజీకి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమై, గ్రామానికి సమీపంలో తవ్వకాలకు అనుకూలమైన పనులను గుర్తించి ప్రాధాన్యంగా చేపట్టాలని,సూచించారు.రైతులకు ఉపయోగపడే విధంగా పనులు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, కొత్త పనుల కోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి పై అధికారులకు పంపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ, ఏపీఓ శ్రావణ్ కుమార్, ఈసీ మోసిన్, గ్రా, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న అగ్నిమాపక మాక్ డ్రిల్



**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో నిర్మల్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అగ్నిమాపక నియంత్రణ రక్షణ మాక్ డ్రిల్ ఆకట్టుకుంది. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను ఎలా కాపాడుకోవచ్చు అగ్నిమాపక సిబ్బంది ప్రత్యక్షంగా మాకు బిల్ రూపంలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రభాకర్ స్టేషన్ అధికారి శివాజీ వైద్యులు ఉన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యల పరిష్కార కోసం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం నిర్మల్ జిల్లా ట్రెజరీ ఉద్యోగులు నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలతో కార్యాలయంలో హాజరై ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రమేష్ అజయ్ సృజన్ తదితరులు ఉన్నారు.



# గోల్డెన్ అవర్ ప్రాణానికి రక్షణ కవచం

**జైపూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ప్రాణాపాయ పరిస్థితుల్లో మొదటి గంట 'గోల్డెన్ అవర్' అని, ఇదే ప్రాణానికి రక్షణ కవచం అని ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే సరైన సమయంలో స్పందిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చున్నారు. ప్రమాదం జరిగిన తొలి 60 నిమిషాలు అత్యంత కీలకమని, ఈ సమయంలో గాయపడిన వ్యక్తికి తక్షణ వైద్య సహాయం అందితే ప్రాణాపాయం తగ్గించవచ్చున్నారు. రక్తస్రావం ఆపడం, శ్వాస సక్రమంగా ఉండేలా చూడడం వంటి ప్రాథమిక చర్యల



ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ప్రమాద బాధితులకు తక్షణ సహాయం చేసి ప్రాణాలను కాపాడిన వ్యక్తులను ప్రభుత్వం "రాహ్-వీర్"లుగా గుర్తించి రూ. 25 వేల నగదు బహుమతితో సత్కరిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించి, అత్యవసర పరిస్థితుల్లో ముందుకు రావడానికి ప్రోత్సహిస్తుందన్నారు. గుండె ఆగినప్పుడు లేదా శ్వాస ఆగినప్పుడు సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. బాధితుని స్పందన, శ్వాసను ముందుగా పరిశీలించి ఛాతిపై సరైన స్థానంలో, సరైన ఒత్తిడితో కంప్రెషన్‌లు ఇవ్వాలన్నారు. నిమిషానికి 100--120 కంప్రెషన్‌ల వేగంతో చేయాలని, శిక్షణ పొందిన వారు మాత్రమే మౌత్-టు-మౌత్ పద్ధతిని అనుసరించి అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు.

## మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి చెందాలి



**కుభీర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అధికారి విజయ లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కుభీర్ ఐకేపి కార్యాలయానికి సందర్శించారు. ఈ సందర్బంగా పీడీమాట్లాడుతూ మహిళా సంఘ భవనాలను త్వరగా నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. రుణాల మంజూరు మహిళలకు రుణ రికవరీపై సీసీలు ప్రత్యేక శ్రద్ధా చూడాలన్నారు. అనంతరం శిల్పకళ దామాని, ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు ఎంపీడీఓ గంగాసాగర్ రెడ్డి ఏపీవో హరిలాల్, ఏపిఎం దత్తాత్రి.సీసీ లు భూమన్న, విఠల్,పరశురాం, గంగాధర్, అమూల్ తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగుల నిరసన



**భీమారం, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు భీమారం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయం లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు పెద్దఎత్తున నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సెక్రెటరీ అత్తే సుధాకర్ మాట్లాడుతూ... రెండవ పి.ఆర్.సి కమిటీ వేసి 30 నెలలు గడుస్తున్నా నివేదిక రాకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. వెంటనే నివేదికను తెప్పించి 51% ఫిట్‌మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు 2వ పి.ఆర్.సిని అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 13 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నెలవారీగా ఇచ్చే అరకొర నిధులు ఉద్యోగుల, పెన్షనర్ల అవసరాలకు సరిపోవడం లేదన్నారు. కొత్త ఈహెచ్ఎస్ విధానాన్ని వెంటనే అమల్లోకి తీసుకువచ్చి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం నగదు రహిత చికిత్సను తక్షణమే అందుబాటులోకి తేవాలన్నారు. ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్ర స్థాయి నాయకత్వం ఆదేశానుసారం ఆందోళనలు కొనసాగుతాయన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో మధుసూదన్, వెటర్నరీ డాక్టర్ రాకేష్ శర్మ, ఏఈఓ అరుణ్ కుమార్, జడ్పిహెచ్ఎస్ భీమారం స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కట్టెల ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం



**బేల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని డోప్టల గ్రామ శివారు లోని రైతు ఉర్జా బ్రిగేడ్ ఫ్యాక్టరీ ఆవరణలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఫ్యాక్టరీ ఆవరణలో దాదాపు తొమ్మిది ఎకరాల స్థలంలో పెద్ద ఎత్తున ఎండిన పత్తి కట్టే నిల్వ ఉంచడంతో అగ్ని ప్రమాదం జరిగింది. శుక్రవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగడంతో ఎండిన పత్తి కట్టలకు నిప్పు అంటుకొని మంటలు ఎగిసిపడ్డాయి. ఘటన ను గమనించిన కార్మికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయడంతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. జిల్లా కేంద్రం నుంచి దాదాపు 35 కిలో మీటర్ల దూరంలో ఈ ఘటన జరిగిన స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకునే సరికి పత్తి కట్టెలు కాలిబుదిదఅయి పెద్దఎత్తున నష్టం వాటిల్లింది.

ఎక్కువ మోతాదులో పత్తి కట్టెలు నిల్వ ఉంచిన స్థలంలో ఫ్యాక్టరీ నిర్వాహకులు ఎలాంటి ఫైర్ సేఫ్టీ మేజర్స్ పాటించకపోవడం తోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న బేల ఎస్.ఐ మధు కృష్ణ ముందుగా ఘటన స్థలానికి చేరుకుని తమ పోలీసు సిబంది, గ్రామ పంచా యతీ సిబ్బంది నీటి ట్యాంకర్‌ల ద్వారా మంటలను ఆర్పే ప్రయత్నాలు చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. అగ్ని మాపక సిబ్బంది రావడంతో మంటలను అదుపు చేయడంతో ఫాక్టరీలోని ఇతర పత్తి కట్టెల నిల్వలకు మంటలు వ్యాప్తి చెందలేదు.



## ప్రమాదాల నివారణకు అవగాహన

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి బస్సులు నడిపే డ్రైవర్లు సురక్షిత ప్రయాణం ఇష్టపడతారని ఎదుటివారిని కూడా గుర్తించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఏకగ్రతతో బస్సు నడిపితే ప్రమాదాలు జరగకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి రాజేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన, డిఎం పండరి, ఆర్ అండ్ బి ఈ సుభాష్, అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

**లక్ష్మణచందా, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో గురువారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమభీమ్ రెడ్డి మాట్లాడుతూ" రైతులందరూ దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మక్కలు అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఆత్మ కమిటీ అధ్యక్షులు రామ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లక్ష్మణచందా సర్పంచ్ ఓస కవిత రాజు మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి మండల నాయకులు కొండ నరేష్ రెడ్డి అబ్బడి ప్రతాపరెడ్డి అద్వాల రమేష్ బిట్లింగ్ రజినీకాంత్ కల్లెడ భూమన్న వెంకటి సిర్ర లింగన్న ముద్రబోయిన వినేష్ రవి పిఏసిఎస్ స్పెషల్ ఆఫీసర్ ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఏఓ ఏఈపీ, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కన్నవారు పోయారు.. కాచుకున్న నానమ్మ కన్నుమూసింది

**ముథోల్‌లో ముగ్గురు చిన్నారుల విషాద గాథ.. అనాథలైన శివ, రామ్, శ్యామ్**

**కొన్నేళ్ల క్రితం తండ్రి, రెండేళ్ల కిందట తల్లి మృతి.. తాజాగా నానమ్మ ఎర్రబాయి కన్నుమూతతో అనాథలుగా మారిన చిన్నారులు**



**ముథోల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

నేతాజీ నగర్‌కు చెందిన ఎర్రబాయి శుక్రవారం అనారోగ్యం కారణంగా చనిపో గా.. తన ముగ్గురు మనవళ్లు శివ, రామ్, శ్యామ్ అనాథలు అయ్యారు. కొన్నేళ్ల క్రితం శివ, రామ్, శ్యాం తండ్రి మరణించగా, రెండేళ్ల కింద తల్లి మరణించింది. దీంతో ఆ ముగ్గురు పిల్లల్ని నానమ్మ ఎర్రబాయి సాకుతూ ఆలనా, పాలన చూసింది. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన ఇప్పటి వరకు కంటికి రెప్పలా కాపాడుకున్న నాన్నమ్మ చనిపోవడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. అనాథలుగా మారిన చిన్నారులను చూస్తూ కాలనీ వాసులు అయ్యో ఇలాంటి కష్టం పగవాళ్లకు సైతం రాకూడదు అంటూ కంటనీరు పెట్టుకుంటున్నారు. అయితే ఈ చిన్నారుల తండ్రి గతంలో హోమ్‌గార్డుగా విధులు నిర్వహించేవారని, నిర్ణీత ఏజ్ వచ్చిన క్రమంలో ఆ హోంగార్డ్ ఉద్యోగం పెద్ద కుమారుడు శివకి ఇస్తే, అన్నదమ్ములకు ఊరటగా ఉంటుంది.



## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

**వాంకిడి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలం ఎనోలి గ్రామానికి చెందిన సుమారు 20 మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వాంకిడి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారు ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి సమక్షంలో పార్టీలో చేరికయ్యారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, కార్యకర్తలపై చూపుతున్న ఆప్యాయత, అభిమానానికి ఆకర్షితులై తాము బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు.

### మున్నూరు కాపులు

## సామాజికంగా, ఆర్థికంగా ఎదిగాలి



**లక్ష్మణచందా, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మున్నూరు కాపులు సామాజికంగా ఆర్థికంగా ఎదిగి సమాజ అభ్యున్నతి కోసం కృషి చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి అన్నారు. మున్నూరు కాపు సంఘం ప్రియదర్శిని నగర్కార్యవర్గ సమోసానికి హాజరయ్యారు. మున్నూరు కాపు మిత్ర మండలి ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అప్పాల గణేష్ చక్రవర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అప్పల ప్రభాకర్ మున్నూరు కాపుసంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బల్స గజ్జరాం, కూన రమేష్మంద లక్ష్మణ్ అనుముల మోహన్ దేవేందర్ తోట సృజన్ సతీష్మురళి తోట నరేంద్రబాబు ఆరిగెల రమణ పెంట అశోక్ నారాయణ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జాతర్ల సర్పంచ్ మెస్రం మాధవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జాతర్ల బజార్‌హత్నూర్ రోడ్డుపై చౌరస్తాలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉందని, ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక స్తోమత కలిగిన దాతలు విరివిగా గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సేవా కార్యక్రమాలు చేపట్టడంలో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జీవన్, పంచాయతీ కార్యదర్శి నవనీత, గ్రామస్తులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**కుభీర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

స్వయం ఉపాధితో తన జీవిత లక్ష్యం సాధించడానికి ప్రయత్నించాడు. అది సహకరించకపోవడంతో కలత చెందాడు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడాయి. బయటపడే మార్గం కనిపించక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన దార్ కుబీర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధార్ కుబీర్ గ్రామానికి చెందిన జరుగు లక్ష్మణ్(46) వ్యవసాయ పనుల కోసం గత సంవత్సరం హార్వెస్టర్ కొనుగోలు చేశాడు. నెల నుండి వాహనం రిపేరుకు గురైంది. దీంతో హార్వెస్టర్ వాహనం సరిగ్గా పని చేయలేదు. కట్టవలసిన రెండు లక్షల రూపాయలు ఎలా కట్టాలో కలత చెందాడు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడాయి. గురువారం తన పంట చేనుకు వెళ్లి పురుగుమందు తాగాడు. ఇంటికి వచ్చి విషయం భార్యతో చెప్పడంతో చుటుపక్కల వారి సహకారంతో బైంసాలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య కమలాబాయి పోలీసులకు ఫిర్యాదు చేసింది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మృతుడు వార్డు సభ్యునిగా గెలుపొందాడు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయమని కుటుంబ సభ్యుల ఆర్తనాథాలతో మిన్నంటాయి.

## స్థలం కేటాయిస్తే బస్టాండ్ నిర్మాణం కోసం కృషి చేస్తాం



**బెజ్జూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

బస్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయిస్తే బస్టాండ్ నిర్మాణం కోసం కృషి చేస్తామని ఆర్ ఎం విజయ భాను తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్, కౌటాల, పెంచికలపేట, బెజ్జూర్ మండలాలలోని మారుమూల గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసిఫాబాద్ డిపో ఆర్టీసీ బస్సులలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పెంచికల్‌పేట నుండి సలుగు పల్లి వరకు రోడ్డు గుంతలమయంగా ఉండడంతో ఆర్టీసీ బస్సులు సైతం చెడిపోతున్నాయి. ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బెజ్జూర్ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం కోసం గ్రామ సర్పంచ్ పాలకవర్గం స్థలం కేటాయించి తీర్మానం చేసి ఆర్టీసీ ఆసిఫాబాద్ డిపో మేనేజర్ రాజశేఖర్ కు సమాచారం అందిస్తే వచ్చి స్థలాన్ని పరిశీలించి బస్టాండ్ నిర్మాణం కోసం నివేదిక పంపిస్తారని తెలిపారు. వారి వెంట ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

## మాణిక్‌గూడ గ్రామ సంరక్షణకు చర్యలు



**- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత**

**- ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి పనులకు శంకుస్థాపన**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కుమ్రం భీం ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా మాణిక్ గూడ గ్రామానికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఫిబ్రవరి నెలలో మాణిక్ గుడా గ్రామ సందర్శన సమయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి గిరిజనులు పలు సమస్యలను తీసుకువెళ్లడంతో పాటు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా తమ గ్రామానికి ఉందని వివరించారు. స్పందించిన కలెక్టర్ నివేదికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడంతో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దాదాపు 46 లక్షల రూపాయలతో రక్షణ గోడకు శుక్రవారం కలెక్టర్ ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి ఎలాంటి నష్టం జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముంపు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ గోడ పునర్నిర్మాణ పనుల ద్వారా గ్రామానికి తలెత్తుతున్న భూమి కోత సమస్య తీరడమే కాకుండా, భవిష్యత్తులో ప్రాజెక్టు ముంపు నుండి గ్రామస్తులకు పూర్తి రక్షణ లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ గుణవంతురావ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### ప్రభుత్వాసుపత్రుల్లో

## నాణ్యమైన వైద్యం అందించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు, రోజువారీగా ఆసుపత్రుల్లో సగటున నమోదవుతున్న ఓపి లు, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లోకి వైద్యం కోసం వచ్చే రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఆసుపత్రులలో అవసరమైన మందులు అవసరాన్ని బట్టి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలన్నారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రులకు వచ్చే జనాలకు వివిధ విభాగాల సమాచారం తెలిసేలా బోర్డులు ఖచ్చితంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల కొరకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సభ్యుడి ఆత్మహత్య

**కుభీర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దార్ కుభీర్ గ్రామానికి చెందిన జరుగు లక్ష్మణ్ 46అనే వ్యక్తి శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలపిన వివరాలు ప్రకారం జరుగు లక్ష్మణ్ గత ఏడాది కింద అర్వెస్టర్ కొనుగుళ్ళు చేయగా తరుచు అర్వస్టర్ చెడిపోవడంతో కట్టావాల్సిన రెండు లక్షల రూపాయలు ఎలా కట్టాలో మనస్తపం చెంది గురువారం మధ్యాహ్నం సమయంలో తన స్వంత వ్యవసాయ క్షేత్రంలోకి వెల్లి గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి తన భార్యతో చెప్పగా వెంటనే చుట్టు ప్రక్కల వారి సహాయంతో బైంసా శ్రీ ప్రైవేట్ అస్పత్రికి తరలించగా చికత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు లక్ష్మణ్ ఇటీవల స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో వార్డ్ సభ్యుడిగా గెలుపొందాడు. అలాగే విద్యాకామిటి చర్మన్ సైతం పని చేశాడు. మృతుడి భార్య కమల బాయి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# పుష్కరాలకు పక్కా ఏర్పాట్లు చేయాలి





**అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**
**చెన్నూర్ గోదావరి ఘాట్ వద్ద ముమ్మర తనిఖీలు..**
**అధికారులకు కీలక ఆదేశాలు**

**చెన్నూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

గోదావరి పుష్కరాలు-2027లో భాగంగా భక్తులకు సౌకర్యవంతంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పుష్కర్ ఘాట్ వద్ద భక్తుల కు సౌకర్యవంతమైన వసతులు కల్పించే దిశగా చేపడుతున్న పనులను తహసీల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పుష్కర్ ఘాట్‌కు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ సౌకర్యాలు విస్తరించాలని, వాహనాల రాకపోకలు సులభంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఘాట్ పరిసర ప్రాంతాల్లో శుభ్రత, తాగునీరు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, దేవాలయ ప్రాంతాల్లో శుభ్రత, ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల పై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. అనంతరం అక్కేపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. నర్సరీ, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గోశాలలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా పర్యవేక్షించాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలో పిల్లలకు సరైన వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.



## అగ్ని ప్రమాదంలో జొన్న పంట

# 30 పైపులు దగ్ధం

**బోథ్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన నవ్వ రామకృష్ణ రైతుకు చెందిన ఏడు ఎకరాలలో జొన్న పంట కటింగ్ చేసి ఉన్న తర్వాత బుధవారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది అయితే తోటలో నిల్వ ఉంచిన 30 పైపులు కాలిపోవడం జరిగిందని బాధితులు రామకృష్ణ తెలిపారు. అయితే గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఉపాధి తెలిపారు. శుక్రవారం ఉదయం పూట బోత్పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగింది. అయితే జొన్న పంట కోత తర్వాత కూడా దాదాపు 15 గంటల వరకు జొన్న పంట ఉందని ఆయన వాపోయారు కాగా అగ్ని ప్రమాదం. ప్రమాదవశాత్తు జరిగింది కాదని కావాలని పంటను దగ్ధం చేసిన వ్యక్తిపై అనుమానం ఉందన్నారు దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం ఇచ్చామని తెలిపారు.కాగా దాదాపు 80 వేల రూపాయల వరకు నష్టం సంభవించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మెరుపు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు.

# మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ మెరుపు దాడులు

**రికార్డులను జల్లెడ పట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు**
**విజిలెన్స్ సోదాలతో డాక్యుమెంట్ రైటర్ల పరార్**
**కార్యాలయాలకు తాళాలు!**



**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కరీంనగర్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం సంచలనంగా మారింది. కార్యాలయానికి వచ్చిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులను చూసి అధికారులు కంగుతిన్నారు. కీలక దస్త్రాలు, రిజిస్ట్రార్‌లను తనిఖీ చేశారు. భూ క్రయ విక్రయాల పై జరిగిన డాక్యుమెంట్లను పరిశీలన జరిపారు. పలు విభాగాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఫీజుల లావాదేవీలపై వివరాలను సేకరించారు. గతంలో ఏసీబీ అధికారుల రైడ్స్, ప్రస్తుత విజిలెన్స్ అధికారుల సోదాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల ముందస్తు రాకను గమనించి డాక్యుమెంటరి రైటర్స్ అన్ని కార్యాలయాలకు తాళాలు వేశారు. సోదాలు నిర్వహించిన వారిలో ఎస్పీ శ్రీనివాసరావు, ఏవోపీలు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడండి



**బోథ్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఉపాధి హామీలో పని చేస్తున్న పూరీలకు తాగునీటి సమస్య రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని బోథ్ ఎంపీడీవో రమేష్ శుక్రవారం సూచించారు. మండలంలోని రఘునాథపూర్ నారాయణపూర్ గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు ఎండ నుండి కాపాడుకునే విషయమై సూచనలుఇవ్వడం జరిగింది.పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. అనంతరం పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది ఇండ్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేసుకోవాలని లబ్ది దారులకు సూచించారు కల్పించాలని ఆయా గ్రామాల సర్పంచులు బాబూలాల్ పృథ్వీరాజ్లకు సూచించారు.ఆయన వెంట ఈసీ మధుకర్ గ్రామాల కార్యదర్శులు సీతారాం మహేష్ లు పాల్గొన్నారు.



## ఐరాస మిషన్‌లో ఖానాపూర్ వాసి

**ఖానాపూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దక్షిణ సూడాన్‌లో శాంతి రక్షణకు ఐక్యరాజ్య సమితి చేపట్టిన మిషన్‌కు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన మేజర్ స్వామినాథ్ నేతృత్వం వహించారు. దక్షిణ సుడాన్‌లో ఇటీవల వరదలతో దెబ్బ తిన్న రహదారులను పునర్నిర్మాణం చేయడంలో భారత సైన్యం, అధికారులు చేసిన కృషిని, మేజర్ స్వామినాథన్ మాట్లాడిన వీడియోను ఐరాస యూన్‌ఎంఐఎస్‌ఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అంతర్జాతీయ స్థాయిలో భారత దేశం తరపున శాంతిస్థాపన కోసం కృషి చేస్తున్న స్వామినాథ్ బృందం చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, అక్కడి పరిస్థితులను ఐక్య రాజ్య సమితి అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జైనూర్ సర్పంచ్ కొడప ప్రకాష్**

**జైనూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్ అన్నారు. ఆయన శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులు వైద్య ఉద్యోగులు స్థానికంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన సమయంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన వైద్య ఉద్యోగులకు కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమయం పాటించాలని సర్పంచ్ కొడప ప్రకాష్ వైద్య ఉద్యోగులకు కోరారు.



# మహనీయులకు 'సర్కారీ' అవమానం!

**భీమిని వ్యవసాయ కార్యాలయం వెనుక చెత్తలో బాపూజీ, అంబేద్కర్ చిత్రపటాలు..**
**అధికారుల తీరుపై నిప్పులు చెరుగుతున్న స్థానికులు**

**భీమిని, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలు ప్రభుత్వ కార్యాలయం వెనకాల పడేసి ఉండడం కలకలం రేపుతోంది. మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యాలయం వెనకాల జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలు కార్యాలయం వెనుక కిటికీ కింద గోడ పక్కన పడేసి ఉండడం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఈ దుశ్చర్యకు పాల్పడింది కార్యాలయం అధికారులా, లేక ప్రైవేటు వ్యక్తుల పనా అనే సందేహాలు స్థానిక ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. అధికారుల తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. కార్యాలయాలలో భద్రంగా ఉంచాల్సిన ఫోటోలను బయట పడేయడం పై అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహాత్ముడి చిత్రపటాన్ని, భారతదేశానికి రాజ్యాంగం రచించిన అంబేద్కర్ మహానుభావుని చిత్రపటాలు ప్రభుత్వ కార్యాలయం వెనకాల పడేసి ఉండడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.



స్థానిక ప్రజలు విచారణ జరిపి దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## 'ఫౌజీ'లో ప్రభాస్ నెక్స్ట్ లెవల్

ప్రస్తుతం పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రాల్లో టాలెంటెడ్ దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్ లో చేస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం ఫౌజీ కూడా ఒకటి. ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ ప్రస్తుతం కొనసాగుతుంది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా విషయంలో ఇంట్రెస్టింగ్ బజ్ ఒకటి వినిపిస్తుంది. ఇది పేట్రియాట్ సినిమా అయినప్పటికీ ప్రభాస్ పై డిజైన్ చేసుకున్న ఎలివేషన్స్ కానీ కొన్ని ఎలివేషన్ ఎపిసోడ్స్ గాని నెక్స్ట్ లెవెల్లో దర్శకుడు హను రాఘవపూడి డిజైన్ చేసుకున్నరాట. ఇన్నాళ్లు హను లోని సాఫ్ట్ యాంగిల్ కనిపిస్తే ఈసారి మాత్రం ప్రభాస్ లాంటి కటౌట్ ని పెట్టుకొని ఏం చెయ్యాలో ఎలా చూపించాలో అందుకు తగ్గట్టుగానే పూర్తి భిన్నమైన సాలిడ్ మాస్ సీన్స్ ని తాను ప్రెజెంట్ చేయబోతున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది. సో హను రాఘవపూడి తన మాస్ చూపించనున్నారని చెప్పవచ్చు. ఇక ఈ సినిమాకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



## 'రాకా'లో షారుక్?

పతాక స్థాయిలో అంచనాలున్న భారతీయ చిత్రాల్లో 'రాకా' ఒకటి. 'పుష్ప' సినిమాలతో దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని అలరించిన అల్లు అర్జున్ కథానాయకుడిగా - అట్లీ దర్శకత్వంలో రూపుదిద్దుకొంటున్న చిత్రమిది. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్ ఇటీవలే విడుదలై అందరి దృష్టినీ ఆకర్షించింది. అల్లు అర్జున్ సరికొత్త అవతారంలో కనిపించి సినిమాపైన మరింత ఆసక్తిని రేకెత్తించారు. ముంబయిలోనే ఎక్కువగా చిత్రీకరణ చేసుకొంటున్న ఈ సినిమాలో బాలీవుడ్ అగ్ర తార షారుక్‌ఖాన్ అతిథి పాత్రలో నటిస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. దర్శకుడు అట్లీ - కథానాయకుడు షారుక్ మధ్య మంచి సంబంధాలున్నాయి. ఈ ఇద్దరూ కలిసి ఇదివరకు 'జవాన్' చిత్రం చేశారు. ఆ అనుబంధం దృష్ట్యా షారుక్ అతిథి పాత్ర ప్రచారానికి బలం చేకూరుతోంది. ఇందులో కథానాయికగా దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఆమెతోపాటు రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు? అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.

కొన్ని రోజుల క్రితం 'జన నాయగన్ సన్నివేశాలు ఆన్‌లైన్‌లో లీక్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో స్టార్‌హీరో మూవీ సీన్స్ లీక్ కావడంతో కోలీవుడ్‌లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'జైలర్ 2' షూటింగ్ దశలోనే లీక్ అయినట్లు సమాచారం. ఈ మూవీలోని కీలక సన్నివేశం షూటింగ్‌కు సంబంధించిన ఫుటేజీ బయటకు వచ్చినట్టు తెలిసింది. దీనిపై స్పందించిన నిర్మాణసంస్థ సన్ పిక్చర్స్.. తమ యాంటీ పైరసీ రంగంలోకి దిగిందని కోలీవుడ్ మీడియా పేర్కొంది. హిట్ మూవీ 'జైలర్'కు సీక్వెల్‌గా 'జైలర్ 2'ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్.



## 'జైలర్ 2' సీన్స్ లీక్!



## సమంత సెకండ్ ఇన్నింగ్స్

ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ నిరంతరం ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె `రంగస్థలం`, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి , వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా? సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామ ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా ? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.

# ఎయిర్‌పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్

- ఫీల్డ్ సర్వే పూర్తి చేసిన కేంద్ర, రాష్ట్ర అధికారులు
- ఎయిర్ పోర్టుతో పాటు ఎయిర్ ఫోర్స్ స్టేషన్
- ఆదిలాబాద్‌లో స్థల పరిశీలనకు జిల్లాలో పర్యటించిన కేంద్ర రక్షణ శాఖ బృందం
- ప్రస్తుత స్థలంతో పాటు మరో 12 వందల ఎకరాలు అవసరమని అంచనా
- జిల్లాకు అభివృద్ధి అవకాశాలు
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు అంశం కీలక దశకు చేరుకుంది. ఇటీవల కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి ఢిల్లీలో స్పష్టత ఇవ్వడంతో ఈ ప్రక్రియ వేగం అందుకుంది. ఇందులో భాగంగానే శుక్రవారం కేంద్ర రక్షణ శాఖ, ఎయిర్ ఫోర్స్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసి నూూ ఫీల్డ్ సర్వే నిర్వహించారు. స్థానిక ఎరోడ్రం మైదానం, పరిసర ప్రాంతాలను పరిశీలించి పలు సాంకేతిక అంశాలపై చర్చించారు. ఈ సర్వేలో జేపీ సబర్వాల్, ఎస్.జీ ఇగ్గా, రాజీవ్ శాకుల్, కాత్యాయని, కల్నల్ నటరాజ్, ఎస్.కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ వారికి స్థానిక పరిస్థితుల పై వివరాలు అందించారు. జిల్లా కేంద్రంలో పూర్తి స్థాయి ఎయిర్ ఫోర్స్ స్టేషన్, ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు మొత్తం 1540 ఎకరాల భూమి అవసరమని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం రక్షణ శాఖ ఆధీనంలో 369 ఎకరాలు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం 450 ఎకరాల భూసేకరణకు అంగీకరించింది. ఇంకా 700 ఎకరాల భూమి అవసరం ఉండటంతో మూతపడ్డ ఫ్యాక్టరీ భూములను సేకరించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి నివేదికను 20 రోజుల్లో కేంద్రానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం మాస్టర్ ప్లాన్, భూ సేకరణకు సంబంధించిన తుది నిర్ణయాలను కేంద్రం ప్రకటించనుంది. రెండున్నర కిలోమీటర్ల పొడవు గల రన్‌వే, ~ుజ టర్మినల్, ఆధునిక సదుపాయాలతో ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

**అభివృద్ధి దిశగా ఆదిలాబాద్: ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తయితే జిల్లాకు అభివృద్ధి దిశగా కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూ సేకరణలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, భూ నిర్వాసితుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయాలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





## ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత శుక్రవారం సిర్పూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని, వడగాలుల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

## గిరిజన ఉపాధ్యాయుల నిరసన

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా తీర్యాని మండలంలోని గిన్నెధరి ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో చేపట్టిన ఈ నిరసనలో, పీఆర్సీ ప్రకటించి 51% ఫిట్‌మెంట్ ఇవ్వాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, సీఆర్టీలకు కనీస టైమ్ స్కేల్ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఖజానాకు 'కాసులు'.. పేదలకు 'కన్నీళ్లు'

**బెల్లంపల్లి జీవో 76 పట్టాల పంపిణీకి కాంగ్రెస్ సర్కార్ బ్రేక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణ వాసుల సొంతింటి కలపై కాంగ్రెస్ ప్రభుత్వం చన్నీళ్లు కుమ్మరించింది. దశాబ్దాలుగా సింగరేణి భూముల్లో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాలకు భూమి హక్కులు కల్పిస్తూ విడుదల చేసినజీవో 76 అమలులో ప్రస్తుతం డెడ్ లాక్ నెలకొంది. గత ప్రభుత్వం హయాంలో ఊరించి.. ఉప్పించి.. సగం మందికి పట్టాలిచ్చి చేతులు దులుపుకోగా, ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం అసలు ఆ ఊసే ఎత్తడం లేదు. దీంతో వేలాది రూపాయలు చలానా కట్టిన బాధితులు మా పట్టాలు మాకు ఇస్తారా? లేక మేము కట్టిన సొమ్ము మాకు వాపస్ ఇస్తారా అంటూ రోడ్డెక్కుతున్నారు.

**అప్పులు తెచ్చి కట్టారు.. ఇప్పుడు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు..**

గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 76 కింద క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసింది. 125 గజాల పైబడిన స్థలాలకు ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధర ప్రకారం వేలాది మంది బాధితులు రూ.1000 నుంచి రూ. 100,000 వరకు చలానాలు చెల్లించారు. రెక్కాడితే గానీ డొక్కాడని సామాన్యులు, తమకున్న కొద్దిపాటి బంగారాన్ని తాకట్టు పెట్టి, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు తెచ్చి మరీ ప్రభుత్వానికి డబ్బులు కట్టారు. డబ్బులు కట్టి రెండేళ్లు గడుస్తున్నా, చేతిలో కేవలం చలానా రశీదులు తప్ప పట్టా సర్టిఫికేట్లు లేవు.

**రాజకీయ చదరంగంలో పేదవాడి 'ఇల్లు..**

గతంలో అప్పటి మంత్రులు బెల్లంపల్లికి వచ్చి వందలాది మందికి పట్టాలు పంపిణీ చేసి ఫోటోలకు ఫోజులిచ్చారు. అయితే, మిగిలిన వేలాది మందికి పట్టాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు చెబుతున్నా, ఎందుకు ఇవ్వడం వారికే తెలియాలి ఇప్పుడు మా ప్రభుత్వం వస్తే మా నేతల ఫోటోలతో ఇస్తాం అనే రాజకీయ పంతం కారణంగానే పట్టాల పంపిణీ ఆగిపోయిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా, ఒక్క కొత్త పట్టాను కూడా పంపిణీ చేయకపోవడంపై బాధితుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. పట్టా చేతిలో లేకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత స్థలం ఉన్నా పత్రాలు లేక ఇల్లు కట్టుకోవడానికి లేదా రిపేరు చేసుకోవడానికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. ఆస్తిని పిల్లల పేరు మీద రాయాలన్నా, అత్యవసరానికి అమ్ముకోవాలన్నా పట్టా లేక రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తిరస్కరణ ఎదురవుతోంది. ఆందోళనలో ప్రజలు రేపు సింగరేణి యాజమాన్యం గానీ, ప్రభుత్వం గానీ స్థలం ఖాళీ చేయమంటే దిక్కెవరని స్థానికులు భయపడుతున్నారు.

**తక్షణమే పట్టాలివ్వాలి.. లేదంటే ప్రజా ఉద్యమమే...**
**ఎం సిపిఐ నేత సబ్బని రాజేంద్రప్రసాద్**



ప్రభుత్వాలు మారినా ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. బెల్లంపల్లి జీవో 76 బాధితులు ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యేపై మరియు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని ఎం సిపిఐ నేత సబ్బని రాజేంద్రప్రసాద్ అన్నారు చలానాలు కట్టిన రశీదులను ప్రదర్శిస్తూ నిరసనలకు సిద్ధమవుతం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇన్–ఛార్జ్ మంత్రి స్పందించి, పెండింగ్‌లో ఉన్న పట్టాలను వెంటనే పంపిణీ చేయాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు డిమాండ్ చేస్తున్నారు. అప్పులు చేసి చలానాలు కట్టిన వారు, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక, ఇటు పట్టా రాక రెండు విధాలా నష్టపోతున్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక పేదలను పీడించే ప్రభుత్వమా అని ప్రశ్నిస్తున్నారు. వెంటనే పట్టాలి ఇవ్వకపోతే ఎంసీబీఐ నేతృత్వంలో ప్రజా ఉద్యమం చేస్తామని రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

# భగ్గుమంటున్న ఎండలు

- ముదురుతున్న ఎండలు
- బయటకెళ్లేందుకు జంకుతున్న జనం
- 44.3 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- పగలు భగభగ రాత్రి ఉక్కపోత
- వ్యాధుల బారిన చిన్నారులు, వృద్ధులు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

భానుడి భగభగతో జనం అల్లాడుతున్నా రు. ఉదయం తొమ్మిది దాటకముందే సూర్యుడు సెగలు కక్కుతుండటంతో జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ వేడిమికి జిల్లా కేంద్రంలోని రోడ్లన్ని మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. వ్యవసాయ, ఉపాధి హామి కూలీలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో గత వారం రోజుల నుంచి గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం 44.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండ తీవ్రత దృష్ట్య అవసరమైతేనే బయటకు రావాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ తారస్థాయికి చేరుకొవడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి ఎండ చురుకుమంటోంది. 11 గంటలు దాటితే ఇంట్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. అప్పటి నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇంట్లో ఉన్నా తీవ్ర ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గలయిన కూలర్లు, ఏసీల ద్వారా ప్రజలు ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందుతున్నారు. కాగా జిల్లాలో పగటి ఉష్ణోగ్రత గత వారం రోజులుగా 42 నుంచి 44 డిగ్రీలకు ఉష్ణోగ్రత నమోదు కావడంతో నిప్పుల కొలిమిగా మారింది. వారం రోజుల నుంచి పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారింది. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల మధ్య ఉష్ణోగ్రతలు 39 నుంచి 41 డిగ్రీల సెల్సీయస్ నమోదవుతోంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు 44 డిగ్రీలకు ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఎండ తీవ్రత మరింత పెరుగుతుండడంతో వీధులు, ప్రధాన రహదారిపై జన సంచారం ఉండడం లేదు. దీంతో రహదారలన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. దినసరి కూలీలు, ప్రధానంగా ఉపాధి హామి పనులు చేస్తున్న వారు ఎండ వేడిని తట్టుకోవడం కష్టంగా మారింది. సాయంత్రం అయిదు గంటల తరువాత కూడా వేడి తగ్గక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతలపానియాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో శీతలపానియా విక్రయాలు ఊపందుకుంటున్నాయి. అలాగే కొబ్బరి బొండాలు విక్రయాలు సైతం జోరుగా కొనసాగుతున్నాయి.

# జైనూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 50 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించేందుకు నివేదిక అందించాలని కమిషనర్ నుండి ఉత్తరాలు

**జైనూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రం లో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని గతంలో ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆడ వెంకటేష్ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మరియు ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. జైనూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఉన్నతీకరించేందుకు తదుపరి పరిశీలన నిమిత్తం ఈ విషయంలో తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా, నియమాల ప్రకారం అభ్యర్థనను పరిధిలోకి వచ్చే జనాభా, భూమి లభ్యత, చుట్టుపక్కల ఆసుపత్రుల దూరం మరియు అవసరమైతే ఆసుపత్రి కీలక పనితీరుపై సరైన సమర్థనతో కూడిన వ్యాఖ్యలను అందించవలసిందిగా జిల్లా ప్రధాన కార్యాలయ సూపరింటిండెంట్ కు అందజేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసిన నేషనల్ హెల్త్ కమిషనర్ నుండి అధికారిక ఉత్తరాలు వెలువడ్డాయి. మూడు మండలాల ప్రజలకు సంబంధించిన విషయాన్ని సంబంధిత అధికారులు అనుకూలమైన నివేదిక అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**బోథ్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**



ఈ ఏడాది జొన్న మొక్కజొన్న పంటలు సాగు అధికంగా ఉన్నందున అదనంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక శాసనసభ్యులు జాదవ్ అనిల్ మార్క్ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ను కోరారు. ఈ మేరకు ముధోల్ ఎమ్మెల్యే రామారావుతో కలిసి హైదరాబాదులో ఎండిని కలవడం జరిగింది. బోత్ నియోజకవర్గంలో దన్నూర్, బోత్ నేరడిగొండ, ఇచ్చోడ,తాంసి, భీంపూర్, బజార్‌హత్నూర్‌లో కొనుగోలు ప్రారంభించాలని కోరారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించి పంటల కొనుగోలు చేపట్టాలని వారు ఎండికి వివరించారు.

# మెరుగైన వైద్యం అందించాలి

- లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మిక తనిఖీ
- ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓపీ రిజిస్టర్, మందుల నిల్వలు మరియు వార్డుల పరిశీలన
- ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని వైద్యులకు ఆదేశం
- వైద్యులు, సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని కలెక్టర్ స్పష్టం

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో భోజన వసతులు, అదనపు గదుల నిర్మాణ పనుల తనిఖీ







**లక్షెట్టిపేట, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆస్పత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను పరిశీలించి మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్ల అనుమతుల్లో నిబంధనలు పాటించాలి



- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- హాజీపూర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్
- హాజీపూర్ మండలం వేంపల్లి, మంచిర్యాల రాజీవ్ నగర్ ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటన



**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాజీపూర్ మండలం వేంపల్లి, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ప్రధాన సమస్యలపై నిరసన ప్రదర్శన



**టిజిఈజెఏసి జిల్లా చైర్మన్ అహ్మద్ ఒమర్ ఉసేన్**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర కమిటీ ఏప్రిల్ 7న నిర్వహించిన విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలు, సెక్రటేరియట్, హెచ్‌ఓడీ కార్యాలయాలు, మండల, డివిజన్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ముఖ్యమైన నాలుగు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రెండవ పీఆర్‌సీ నివేదికను వెంటనే విడుదల చేసి 51 శాతం ఫిట్‌మెంట్‌తో జూన్ 2లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.13 వేల కోట్ల బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి రిటైర్ అయిన ఉద్యోగులు, పెన్షనర్లు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల అమలులో ఉన్న ఆలస్యాన్ని తొలగించి కొత్త ఈహెచ్‌ఎస్ విధానంతో మే నెల నుంచి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించాలని, ముఖ్యంగా 2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మరిన్ని 64 పెండింగ్ అంశాలను కూడా ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని కోరింది.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సోనాల మండల కేంద్రం
# ఇక 'థర్డ్ ఐ' పహారాలో

**బోథ్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న సోనాల మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రం మీదుగా ప్రతిరోజు వేలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్నారు. అయితే సరిహద్దు ప్రాంతాల నుండి ఎవరు వచ్చి పోతున్నారనేది తెలియకుండా పోతున్నది. మరో వైపు దొంగతనాలను నివారించాలన్న ఉద్దేశంతో కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసు అధికారుల సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఏదైనా సంఘటన జరిగితే దొంగలను పట్టుకునే ఆస్కారం ఉందని గ్రామస్తులకు వివరించారు. దీంతో సర్పంచ్ యాల బిందుజ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

## గ్వాలియర్ ఎల్ఎన్ఐపీఈలో
# క్రీడా కోర్సుల ప్రవేశాలు

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం):**
భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని గ్వాలియర్ 'లక్ష్మీబాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్' లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను వివిధ క్రీడా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సేవల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం అర్హతలు, వయోపరిమితి, ప్రవేశ పరీక్ష షెడ్యూల్ మరియు దరఖాస్తు విధానం వంటి పూర్తి వివరాలను సంస్థ అధికారిక వెబ్‌సైట్ www.lnipe.edu.in లో చూడవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల జిల్లా యువతీ యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందేహాల నివృత్తి కోసం మంచిర్యాలలోని జిల్లా యువజన సేవల కార్యాలయాన్ని లేదా 0751-4000887 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.